Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

Postal regd: GTR/115/2025-27

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక

అమరావతి సంపుటి (Vol) : 11 సంచిక (Issue) : 44 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 (Andhra Pradesh Capital's First Telugu Weekly)

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

గురువారం, 26 - 2 - 2026


94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI : APTEL/2015/66622 Postal regd: GTR/115/2025-27 స్థాపితం : 2015

## ఉగ్ర ముప్పు హెచ్చరికల వేళ.. కశ్మీర్‌లో ఐఈడీని గుర్తించిన సైనికులు



**జమ్మూకశ్మీర్ :** ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా మత ప్రాధాన్యం కలిగిన ప్రాంతాల్లో ఉగ్రమూకలు దాడులకు ప్లాన్ చేస్తున్నట్టు నిఘా వర్గాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే. పాక్ ప్రేరేపిత ఉగ్ర సంస్థ లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) దాడులకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐఈడీ బాంబులతో దాడులకు తెగబడే అవకాశం ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలు జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర కుట్రను భగ్నం చేశాయి. గండేర్‌బాల్ జిల్లాలో రోడ్డు పక్కన ఓ బ్యాగులో మందుపాతర (ఐఈడీ)ను భారత సైన్యం గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ సాయంతో పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసినట్లు అధికారులు తెలిపారు. సఫాపోరా ప్రాంతంలోని కోహెస్తాన్ కాలనీకి సమీపంలోని గులాబ్ షేక్ మొహల్లా వద్ద రోడ్డుపక్కన ఐఈడీ ఉన్న బ్యాగును అధికారులు గుర్తించారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయని, వాహనాల రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. అలానే మరికొన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఏవైనా అనుమానాస్పద వస్తువులు ఏమైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను కోరారు. ఉగ్ర ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో పోలీస్ బృందాలు, భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

## వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే ఊరుకోను : సీఎం చంద్రబాబు




**పల్నాడు జిల్లా, (రాజధాని వార్తలు):** ఏపీ శాసన మండలిలో వేంకటేశ్వర స్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు చేసిన నిరసనలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ అంశంపై వినుకొండ సభలో సీఎం మాట్లాడుతూ.. చెప్పులు వేసుకుని వేంకటేశ్వర స్వామి ఫొటోలను విసిరేశారని మండిపడ్డారు. శ్రీవారి విషయం బయట మాట్లాడకూడదని రెండు రోజులుగా ఆగానన్నారు. వేంకటేశ్వరస్వామి స్వయంగా తనను కాపాడారని.. వేంకటేశ్వర స్వామిని అపవిత్రం చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. శ్రీవారి లడ్డూను అపవిత్రం చేశారని చెబితే హెరిటేజ్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నారు. 'నేను ప్రాణం పోయినా తప్పు చేయను' అని స్పష్టం చేశారు. లడ్డూ ప్రసాదానికి వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పిందన్నారు. తప్పు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తప్పును పక్క వాళ్లపై నెట్టే నీచులు కూడా ఉన్నారన్నారు. అలాంటి కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయం చేయాలా అని విమర్శించారు.

**జైలుకు వెళ్తానని ఊహించలేదు..**

తాను కూడా జైలుకు వెళ్తానని ఊహించలేదని.. నోటీసు ఇస్తే సమాధానం చెప్పేవాడినని సీఎం చంద్రబాబు అన్నారు. 'నా ప్రాణం పోయినా పరవాలేదు... రాష్ట్రం కోసం పోరాడతాను' అని చెప్పుకొచ్చారు. చాలా మంది తాను జైల్లో నుంచి ప్రాణాలతో బయటకు రారని అనుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొందరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు మట్లాడుతున్నారని.. రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు.

**అదే వారికి చివరి రోజు..**


డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికొస్తే వారికదే చివరిరోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వివేకా హత్యను గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నారాసుర రక్త చరిత్ర అంటూ తనపై నెపం నెట్టారని.. వివేకా హత్య చుట్టూ నాటకాల రాయుడు నాటకాలు ఆడారంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సులో కాంగ్రెస్ తీరు ఆవేదన కలిగించిందన్నారు. కాంగ్రెస్ తీరు దేశానికి మంచిది కాదన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలని తెలిపారు. దేశానికి మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**తిరుపతి, (రాజధాని వార్తలు):** కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు శనివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు కేంద్రమంత్రికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపల రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో టీటీడీ ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన ఆయన దానిని అద్భుతంగా ఉందని అభివర్ణించారు. అధునాతన టెక్నాలజీని వినియోగించి టీటీడీ.. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందన్నారు కేంద్రమంత్రి. త్వరలోనే ఈ మోడల్‌పై పూర్తి అధ్యయనం చేసి సివిల్ ఏవియేషన్ రంగంలో కూడా ఇలాంటి అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో సివిల్ ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన తెలిపారు. 2014లో దేశంలో 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం అవి 165కి పెరిగాయని రామ్మోహన్ నాయుడు వివరించారు. రాబోయే 20 సంవత్సరాల్లో ఏటా 10 శాతం వృద్ధి చెంది ఈ రంగం మరింత ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీటీడీ కల్పిస్తున్న అత్యుత్తమ సౌకర్యాలపై భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అలాగే, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం మహాపాపం : ప్రత్తిపాటి పుల్లారావు




**పల్నాడు జిల్లా, (రాజధాని వార్తలు):** చిలకలూరిపేటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సంప్రోక్షణ చర్యలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేశారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరునితో వైసీపీ రాజకీయ పరాచకాలు ఆడుతోందని మాజీ మంత్రి తీవ్రంగా విమర్శించారు. స్వామివారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం దుర్మార్గమని.. మహా పాపమని అన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయాలన్నదే వైసీపీ లక్ష్యమ న్నారు. మండలిలో తమకు బలం ఉందని భావించి కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారని రుజువైనా కావాలనే శాసనమండలిలో రచ్చ చేస్తున్నారని ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టించడానికే హెరిటేజ్ సంస్థను రాజకీయాల్లోకి లాగారని తెలిపారు. రాజకీయాలకు తనను వాడుకుంటున్న వారిని శ్రీవారు కచ్చితంగా శిక్షిస్తారనేది చరిత్ర ఎరిగిన సత్యమని హెచ్చరించారు. హిందూ సమాజం, శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.

## వైసీపీ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాల్సిందే : భానుప్రకాశ్ రెడ్డి



**న్యూఢిల్లీ :** శాసనమండలిలో వైసీపీ నేతలు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పట్ల చూపిన వ్యవహారాన్ని టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఇది దైవద్రోహం.. అపచారం' అని మండిపడ్డారు. శాసనమండలిలో వైసీపీ నేతలు చెప్పులు, బూట్లు వేసుకుని వేంకటేశ్వర స్వామి ఫోటోలు పట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జగన్‌మోహన్ రెడ్డి కళ్లల్లో ఆనందం చూడాలని, ఆయనను సంతృప్తి పరిచేందుకు నేతలు వ్యవహరించిన తీరు దురదృష్టకరమని మండిపడ్డారు. 'మీరు వేంకటేశ్వర స్వామి భక్తులా? యేసు భక్తులా?' సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్వామి భక్తులైతే ఈ విధంగా ప్రవర్తించరని ఆయన అన్నారు. వైసీపీ నేతలకు బుద్ధి లేదని భానుప్రకాశ్ రెడ్డి విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు టీటీడీని టార్గెట్ చేసి దాడులు చేశారని గుర్తు చేశారు. వైసీపీ నేతలు చెప్పులు వేసుకొని వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని తీసుకు వెళ్లిన సంఘటనపై న్యాయ నిపుణులతో మాట్లాడానని, స్వామివారి పట్ల అపచారం చేసిన వారికి లీగల్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. హిందువులను గౌరవించే వ్యక్తి అయితే జగన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే దీనికి డైరెక్షన్ జరిగిందని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ ధర్మాన్ని, దేవాలయాలను అవహేళన చేసే విధంగా వ్యవహరించారని ఆయన మండిపడ్డారు. శాసనమండలి పెద్దల సభను వైసీపీ నేతలు 'రాక్షస సభ'గా మార్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ధర్మంపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. నిన్నటి సంఘటనపై జగన్‌మోహన్ రెడ్డి సహా అందరూ క్షమాపణ చెప్పాలని, అలిపిరికి వచ్చి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన ఏడుకొండలపై కొలువైన స్వామితో ఆటలాడుకోవడం మంచిది కాదని... గతంలో విమర్శించిన వారు మాడి మసైపోయారని హెచ్చరించారు. వేంకటేశ్వర స్వామి ఆగ్రహం వల్లే వైసీపీ 11 స్థానాలకు పరిమితమయ్యారని భానుప్రకాశ్ వ్యాఖ్యలు చేశారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని.. వారిలో మొదటి స్థానంలో భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నారని భాను ప్రకాశ్ ఎద్దేవా చేశారు. కరుణాకర్ రెడ్డి సిట్ విషయంలో మాట్లాడిన దానిలో వాస్తవం లేదని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి నెయ్యి కొనుగోలులో మార్పులు చేసినప్పుడు భూమన ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. వైసీపీ నేతలు హిందూ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాన్ తిరగే పరిస్థితి లేదన్నారు. ఎన్డీఏ కూటమిని అడ్డుకోలేకనే టీటీడీని అడ్డుపెట్టుకుని డ్రామాలు చేస్తున్నారని భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

## దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దు.. జగన్ అండ్ కోపై శ్రీనివాసానంద సరస్వతి ధ్వజం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** శాసనమండలిలో కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని పట్టుకున్న సమయంలో.. వైసీపీ ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు వేసుకొని చాలా అభ్యంతరకరంగా వ్యవహరించారని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు చేసిన నిరసనపైన తీవ్రంగా ఆవేదన చెందుతున్నామని అన్నారు. నాయకులుగా మీరే తప్పు చేస్తే సమాజానికి ఏం సందేశం ఇస్తారని ఫైర్ అయ్యారు.

**ఎమ్మెల్సీలు క్షమాపణ చెప్పాలి..**

దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని గతంలో చెప్పామని.. ఈ విషయంలో చాలాసార్లు హిందూ సంఘాలుగా ఖండించామని శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. ఎమ్మెల్సీలు వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని, ప్రాయశ్చిత్తంతో చెంపలు వేసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ నాయకులు కూడా ఇలా చేయడం చాలా బాధాకరమన్నారు. వైసీపీ హయాంలో ఆలయాల మీద దాడులు చేశారని ధ్వజమెత్తారు. హిందూ సమాజాన్ని చాలా బాధపెట్టారని.. అనేకసార్లు వెక్కిరిస్తూ కూడా నేతలు మాట్లాడారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**లడ్డూ ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు..**

తిరుమలలో లడ్డూ ప్రసాదాన్ని సైతం భ్రష్టు పట్టించారని శ్రీనివాసానంద సరస్వతి ధ్వజమెత్తారు. ఇప్పటికీ వైసీపీ నేతలు ఇలాంటి రాద్ధాంతాలు చేయడం తగదని అన్నారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. విజయవాడలో త్వరలోనే సాధువులతో సమావేశం నిర్వహిస్తామని.. ఈ సమావేశంలో ఆలయాల్లో జరిగిన అపచారాలు, దాడులపై చర్చిస్తామని వివరించారు. ఇలాంటి దుశ్చర్యలపై వైసీపీ నేతలకు హిందూ సమాజం బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

**హిందువులంటే విశ్వాసం లేదు..**

జగన్ మోహన్ రెడ్డికి హిందువులంటే విశ్వాసం లేదని శ్రీనివాసానంద సరస్వతి దుయ్యబట్టారు. వైసీపీ నేతలకు కూడా హిందూ మతం అంటే విశ్వాసం లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ చెప్పారని వైసీపీ నేతలు అలా చేయడం చాలా పెద్ద తప్పని మండిపడ్డారు. జగన్ రెడ్డికి హిందూమతం గురించి తెలియకపోతే వైసీపీ నేతలతో వేంకటేశ్వరస్వామికి, హిందూ సమాజానికి వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పి చెంపలు వేయించాలని శ్రీనివాసానంద సరస్వతి హితవు పలికారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం







**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతి పత్తిలో రోటరీ క్లబ్ మరియు తెలుగు విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కే జాన్ మిల్టన్ అధ్యక్షత వహించారు. అధ్యక్ష ఉపన్యాసంలో ఆయన భాష ప్రవాహం లాంటిదని, ఎవరికివారు తమ తమ మాతృభాషలను పరిరక్షించుకోవాలి అన్నారు. భాష మాత్రమే మానవుని ఇతర జీవుల నుంచి వేరు చేస్తుందని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన పూర్వ ప్రధానాచార్యులు సిద్ధులు మాస్టారు మాట్లాడుతూ చైనా దేశం నేడు ప్రపంచ అగ్రగామి దేశంగా ఎదగడానికి ప్రధాన కారణం చైనీస్ భాష పట్ల వారికి ఉన్న నిబద్ధతని తెలియజేశారు. మరొక పూర్వ ప్రధాన ఆచార్యులు భద్రయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో మాతృ భాషతోపాటు అన్య భాషలో నేర్చుకోవలసినటువంటి ఆవశ్యకతను తెలియజేశారు. చివరిగా కళాశాల సి పి డి సి సెక్రెటరీ రోటరీ క్లబ్ అధ్యక్షులు అయినటువంటి బుసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడు మాట్లాడుతూ గిరిజన భాషలను గిరిజనులు మాట్లాడి వారి భాషలను ఆ భాషలోని యాసను సంరక్షించుకోవాలని చెప్పారు. మాతృ భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ కపిల భారతి, తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎన్.సుబ్బరాజు అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, పరీక్షల నియంత్రణ అధికారి శ్రీనివాసరావు చరిత్ర విభాగాధిపతి కిరణ్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో ఘనంగా ముగిసిన "వి.ఎల్.ఎస్.ఐ", "ఎలక్ట్రానిక్స్‌లో కృత్రిమ మేధస్సు" యొక్క పాత్రపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగలోని సీతం కళాశాలలో నిర్వహించిన "వి.ఎల్.ఎస్.ఐ మరియు ఎలక్ట్రానిక్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ) పాత్ర"పై వారం రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 21, 2026న ఘనంగా ముగిసింది. ఈ వారం పాటు నిర్వహించిన శిక్షణలో వి.ఎల్.ఎస్.ఐ బేసిక్స్, చిప్ డిజైన్ దశలు, అలాగే ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క విస్తృత ఉపయోగాలు వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏ.పి.ఎస్.ఎస్.డి.సి) నుండి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.శివ నాగరాజు అప్లికేషన్ స్పెసిఫిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఎ.ఎస్.ఐ.సి) మరియు ఫీల్డ్ ప్రోగ్రామ్‌అబుల్ గేట్ ఎరే (ఎఫ్.పి.జి.ఏ) కాన్సెప్ట్స్ గురించి వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏ.పి.ఎస్.ఎస్.డి.సి) నుండి మరో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ ఎ.జయగోపినాథ్ మరియు ఎస్.ప్రవీణ్ ఎలక్ట్రానిక్స్‌లో ఏ.ఐ యొక్క పాత్ర, భవిష్యత్ అవకాశాలు మరియు పరిశ్రమ అవసరాలపై వివరంగా చర్చించారు. అలాగే ప్రోగ్రామింగ్ నైపుణ్యం పెంపు, సమస్య పరిష్కార సామర్థ్యం, పరిశోధన దృక్పథం, పరిశ్రమకు సిద్ధమైన నైపుణ్యాలు అభివృద్ధి గురించి వివరించారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు ఆటోమేటెడ్ లెర్నింగ్, వర్చువల్ టీచింగ్ అసిస్టెంట్లు మరియు స్మార్ట్ క్లాస్‌రూమ్స్‌లాంటి ఏ.ఐ అప్లికేషన్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్ములు, స్మార్ట్ ట్యూటరింగ్ సిస్టమ్స్ మరియు చాట్‌బాట్స్ ద్వారా కస్టమర్ సేవలు లాంటి ఏ.ఐ అప్లికేషన్స్ గురించి వివరించారు. ఈసీఈ విభాగాధిపతి డా.టి.డి.వి.ఎ.నాయుడు సర్క్యూట్ లోపాల ముందస్తు గుర్తింపు, సెన్సార్ డేటా విశ్లేషణ, లేఅవుట్ ఆప్టిమైజేషన్, ఫాల్ట్ విశ్లేషణ మరియు ఐ.ఒ.టి పరికరాల్లో డేటా ప్రాసెసింగ్‌లాంటి ఏ.ఐ అప్లికేషన్స్ గురించి విద్యార్థులకు తెలియచేసారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ముగ్గురు శిక్షకులను ఘనంగా సత్కరించి, వారి సేవలను ప్రశంసిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వారం రోజుల శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, వారిలో వ్యవస్థాపక దృక్పథాన్ని అభివృద్ధి చేసి, భవిష్యత్తు అవకాశాల వైపు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చింది.

# ఆర్థిక స్వాతంత్ర్యంతోనే మహిళల వృద్ధి

## - ఉజ్వల భవిష్యత్తుకు వ్యక్తిగత అవగాహన అవసరం : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ఆర్థిక స్వాతంత్ర్యంతోనే మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఒకరిపై ఆధారపడకుండా తమకు తాము సంపాదించిన డబ్బులతో అవసరాలను తీర్చుకోవడమే ఆర్థిక స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు. ఎవరిపై ఆధారపడనప్పుడే అనుకున్నవి సాధించగలరని, విజ్ఞానంతో పాటు సంపాదించుకునేందుకే చదువు అని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. డిగ్రీ సాధించేలోగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఉద్యోగంలో చేరి, సంపాదనను ఆర్జించాలని, అంతవరకూ వివాహం చేసుకోరాదని హితవు పలికారు. శనివారం పాచిపెంట మండలం పి.కోనవలసలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో వ్యక్తిగత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థినులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తుకు వ్యక్తిగత అవగాహన అవసరమని అన్నారు. నిత్యం వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. ఒకవేళ ఎవరైనా అనారోగ్యంతో లేదా అపరిశుభ్రంగా ఉంటే వారికి సున్నితంగా సంకేతాల ద్వారా తెలియజేసి సరిదిద్దాలని సూచించారు. చదువుతో పాటు శారీరక శ్రమ, నృత్యం వంటి కళల్లో కూడా విద్యార్థినులు చురుగ్గా పాల్గొనాలని, అప్పుడే మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. 16 ఏళ్ల వయసులో ఎల్లప్పుడూ ఉత్సాహంగా, చురుగ్గా కనిపించాలని, నిస్తేజంగా ఉండరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని అన్నారు. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజంలో ఎలా మెలగాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణకు ఉద్దేశించిన పోక్సో చట్టంపై విద్యార్థులకు ఉపాధ్యాయులతో వివరించారు. మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టడానికి అందుబాటులో ఉన్న పోలీసు సేవలు, భద్రతా యాప్‌లను వినియోగించుకోవాలని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, పిల్లలకు అండగా నిలిచే 'వన్ స్టాప్ సెంటర్' సేవలు, 'మిషన్ వాత్సల్య' పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం : రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల

## - తోరణాలైన తెలుగు అక్షరాలు...సందడి చేసిన అమ్మ భాషలో పదాలు - ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు అంతర్జాతీయ మాతృభాషా పురస్కార ప్రదానం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో నిర్వహించిన అంత ర్జాతీయ మాతృభాషా దినోత్సవం పండుగ వాతావరణంలో జరిగింది. తెలుగు అక్షరాలు తోరణాలయ్యాయి.. అమ్మభాషలో పదాలు మనసుల్లో సందడి చేశాయి.. అచ్చులు.. హల్లులు పోటీ పడుతూ తల్లి భాష వైభవాన్ని కళ్లముందు కదలాడించాయి.అక్షరం అలరించింది... పదం పులకరించింది.. అమృత తుల్యమైన భాషణలు, ఆకట్టుకునే ప్రసంగాలతో అడు గడుగునా తెలుగుదనం ఉట్టిపడింది. సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల మాట్లాడుతూ ఒక ప్రపంచాన్ని సృష్టించే బలం తెలుగు భాషకు ఉందని, భాష మనతో పాటు మన మనసులో, ఆత్మలో ఉంటుందని, మాతృ భాష వాడుకలో ఉన్నంత కాలం మనకు గౌరవం, మర్యాద, గుర్తింపు లభిస్తాయని, అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం లభిస్తాయని అన్నారు. సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ 'అమ్మ' ఒడిలోను చదువుల తల్లి బడిలోను, బతుకు మడిలోను, సంస్కారపు గుడిలోను, తెలుగు నుడి మన శ్వాస కావాలని తల్లి ఒడిలోనే పిల్లలకు భాషపై ఇష్టాన్ని పెంచాలని 'భాష, వారసత్వం, సంస్కృతితోనే మన సంబంధాలు బలోపేతం అవుతాయని అన్నారు. కార్యక్రమాన్ని ముతవల్లి, ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్, డాక్టర్ ఖలీల్ బాబు కుమారుడు మహమ్మద్ అహమ్మదుల్లా షరీఫ్ జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. గీతాంజలి పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినుల దేశభక్తి, మాతృభాష పరిరక్షణ కోసం చేసిన కార్యక్రమం, ప్రముఖ రంగస్థల కళాకారుడు మండా రమేష్ ప్రదర్శించిన దుర్యోధన ఏకపాత్రాభినయం, ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్యకు చెందిన గాయనీ గాయకులు ఉమామహేశ్వరి, కూర్మారావులు ఆలపించిన సినీగీతాలు, శైలజ కుమారి ఆలపించిన దేశభక్తి గీతాలు, సమైక్య భారతి కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావు ఆలపించిన పద్యాలు అందరినీ అలరించాయి. విక్రమసింహపురి విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య రొక్కం సుదర్శనరావు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య పి.ప్రేమానందం, సమైక్య భారతి సమన్వయకర్త పి.కన్నయ్య, ఎంవి సత్యనారాయణలు తెలుగు భాష గొప్పదనాన్ని, మాతృభాష విశిష్టతను వివరించారు.కార్యక్రమంలో భాగంగా మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఆదిత్యా మహిళా డిగ్రీ కళాశాలకు రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ పురస్కారాన్ని సమితి అధ్యక్షులు గురుప్రసాద్‌తో కలసి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ ఎ శ్రీనివాసరావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉత్తరాంధ్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి, సమితి కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, సలహాదారులు ముళ్లపూడి సుభద్రాదేవి, దాసరి పద్మ, పాఠశాల డైరక్టర్ రాజేష్, ప్రధాన ఉపాధ్యాయురాలు మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : జడ్పీటీసీ గార తౌడు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని జడ్పీటీసి గార తౌడు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిసరాలను చీపుర్లు చేతబట్టి శుభ్రం చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో రోగాలు బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తన పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కళ్యాణి, వెలుగు ఏపీఎం నారాయణరావు, ఉప సర్పంచ్ కర్రి రామనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బగ్గాములో అగ్ని ప్రమాదం - కాలి బూడిదైన గడ్డి వాము

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం మండలంలో గల కొత్త బగ్గాము గ్రామంలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో దాన చంద్రరావు కళ్ళశీలో గల గడ్డివాము అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో సుమారు 20 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానిక ఫైర్ ఆఫీసర్ ఎం.ఎస్.వి రవి ప్రసాద్ తెలిపారు. కాల్చిన సిగరెట్టు అజాగ్రత్తగా పారేయడం వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద ఘటన స్థలానికి



వచ్చి మంటలను అదుపు చేయడంతో ప్రమాద తీవ్రతను తగ్గించగలిగారు. స్థానికులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.

# ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరామర్శ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం పొట్టేపాలెంలోని శ్రీనివాసులు రెడ్డి ఇంటికి వెళ్లిన ఎంపీ.. టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి ఇందుపూరు అత్యుచ్ రెడ్డి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. శ్రీనివాసులు రెడ్డి మృతి తీరని లోటని, అలాంటి వ్యక్తిని కోల్పోవటం వ్యక్తిగతంగా బాధాకరమన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శ్రీనివాసులు రెడ్డి చేసిన శ్రమ ఎనలేనిదని అన్నారు. ఎప్పుడు ఎలాంటి అవసరం ఉన్నా.. తాము అండగా ఉంటామని చెప్పారు. శ్రీనివాసులు రెడ్డి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, గుడి హరి రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత మహాసముద్ర నావికా సింపోజియం అధ్యక్ష పదవిని చేపట్టిన భారతదేశం








**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంలో జరిగిన 9వ హిందూ మహాసముద్ర నావికా సింపోజియం (ఐఓ ఎన్ఎస్) అధిపతుల సమావేశం, ఐఓఎన్ఎస్ సభ్యులు, పరిశీ లకులు మరియు ఇతర హిందూ మహాసముద్ర తీర దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 33 దేశాల నుండి నావికాదళాల అధిప తులు మరియు సముద్ర భద్రతా సంస్థల అధిపతులను ఒకచోట చేర్చింది. అట్లాంటిక్ నుండి పసిఫిక్ వరకు పాల్గొనడం హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర సహకారం మరియు భద్రతను బలోపేతం చేయడానికి కట్టుబడి సారూప్యత కలిగిన నావికా దళాల పెరుగుతున్న అమరికను ప్రతిబింబిస్తుంది. ఈ వేదికకు ఒక చారిత్రాత్మక క్షణంలో, భారత నావికాదళం రాయల్ థాయ్ నేవీ నుండి ఐఓఎన్ఎస్ అధ్యక్ష పదవిని చేపట్టింది, ఇది 16 సంవత్సరాల తర్వాత భారతదేశం తిరిగి అధికారంలోకి రావడాన్ని సూచిస్తుంది. 2008 నుండి 2010 వరకు ప్రారంభ అధ్యక్ష పదవిని నిర్వహించిన భారతదేశం ఇప్పుడు వృత్తిపరమైన సముద్ర సహకారం కోసం కేంద్ర వేదికగా అభివృద్ధి చెందిన ఫోరమ్‌ను ముందుకు తీసుకువెళుతుంది. నావికాదళ అధిపతి ఐఓఎన్ఎస్ చైర్మన్ అయిన అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, సముద్ర భద్రత, మానవతా సహాయం మరియు విపత్తు ఉపశమనం, సమాచార భాగస్వామ్యం, పరస్పర చర్యపై దాని వర్కింగ్ గ్రూపులను సహకారానికి ప్రధాన డ్రైవర్లుగా బలోపేతం చేయడం ద్వారా ఐఓఎన్ఎస్ యొక్క క్రియాత్మక ఔచిత్యాన్ని బలోపేతం చేయడానికి స్పష్టమైన మరియు ముందుకు సాగే దృష్టిని వ్యక్తపరిచారు. కాన్ క్లేవ్ సమయంలో జరిగిన ముఖ్యమైన పరిణామాలలో సభ్య నావికాదళాల మధ్య వినియోగం, సంస్థాగత కొనసాగింపు మరియు సురక్షితమైన నిశ్చితార్థాన్ని పెంపొందించడానికి భారత నావికాదళం అప్‌గ్రేడ్ చేసిన ఐఓఎన్ఎస్ వెబ్‌సైట్ ప్రారంభించింది. ఫిలిప్పీన్స్‌ను అబ్జర్వర్‌గా చేర్చారు. ఒమన్ హెచ్ఏడిఆర్‌పై ఐఓఎన్ఎస్ వర్కింగ్ గ్రూప్‌లో చేరింది. ఐఓఎన్ఎస్ కింద సహకార నిశ్చితార్థం యొక్క పరిధిని మరింత పెంచింది. ఫోరమ్ యొక్క సహకార పరిధిని విస్తృతం చేసింది.

ఐఓఎన్ఎస్ మారిటైమ్ ఎక్సర్‌సైజ్ (ఐఎంఇ ఎక్స్) నిర్వహణ, ఐఓఎన్ఎస్ నావికాదళాలు మరియు సముద్ర భద్రతా సంస్థల సిబ్బంది భాగస్వామ్యంతో IOS SAGARను ఐఓఎన్ఎస్ సభ్య దేశాలకు నిరంతరం మోహరించడం మరియు కార్యాచరణ పరస్పర చర్య, వృత్తిపరమైన మార్పిడి మరియు సామర్థ్య మెరుగుదలను పెంచే లక్ష్యంతో నిర్మాణాత్మక సముద్ర సమాచార భాగస్వామ్య వర్క్‌షాప్‌లు మరియు సంభాషణలు వంటి వాటితో సహా భారతదేశం తన పదవీకాలంలో ముందుకు తీసుకెళ్లాల్సిన చొరవలను కూడా వివరించింది. 9వ సమావేశం ఐఓఎన్ ఎస్ పరిణామంలో ఒక కొత్త దశను సూచిస్తుంది. భారతదేశం అధ్యక్ష పదవిని చేపట్టడంతో, ఇది హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర స్థిరత్వానికి బలపడిన వేగాన్ని, విస్తరించిన నిశ్చితార్థాన్ని మరియు లోతైన సమిష్టి నిబద్ధతను సూచిస్తుంది.

# సాంకేతిక విద్యతోపాటు వ్యక్తిగత వికాసం, ముందస్తు నైపుణ్యం అవసరం

## - విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయిన గూగుల్ రీజనల్ డైరెక్టర్, మీడియా సొల్యూషన్ ఆసియా పసిఫిక్ : నిహారిక






**అల్లవరం, (రాజధాని వార్తలు):** విద్యార్థులు సాంకేతిక విద్యపైనే కాకుండా వ్యక్తిగత వికాసం, అడ్వాన్స్ స్కిల్స్ (ముందస్తు నైపుణ్యం) లీడర్ షిప్ క్వాలిటీస్ వంటి స్కిల్స్ కలిగి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని గూగుల్ రీజనల్ డైరెక్టర్ మీడియా సొల్యూషన్ ఆసిఫ్ పసిఫిక్ నిహారిక విద్యార్థులకు సూచించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన రిజొనెన్స్ 2కె 26 యువగళ ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. రిజొనెన్స్ 2కె 26 యువగళ ఉత్సవాలకు నిహారిక ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ) ముఖ్య పాత్రను వివరిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ముందస్తు నైపుణ్యాన్ని (అడ్వాన్స్ స్కిల్స్) కలిగి ఉన్న నాడే పోటీ ప్రపంచంలో ముందుకు సాగగలమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సమయపాలన, సత్ప్రవర్తన, నాయకత్వ లక్షణాలు, సంఘీభావం, టీం వర్క్, కమ్యూనికేషన్ స్కిల్స్ అలవర్చుకుంటే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోగలుగుతారని అన్నారు. రానున్న రోజులలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా ప్రభావాన్ని చూపుతోందని తద్వారా సాంకేతిక రంగంలో ఎన్నో మార్పులు వస్తాయని దానికి తగ్గట్టుగా విద్యార్థులు స్కిల్స్ నేర్చుకొని ముందుకు సాగాలన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి తగ్గట్టుగా విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన స్కిల్స్ అలవర్చుకున్న నాడే ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. విద్యార్థిని విద్యార్థులతో ఆమె ముచ్చటిస్తూ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు, సూచనలు ఇచ్చారు. కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ మాట్లాడుతూ కళాశాలలో నిర్వ హించే సాంకేతిక మరియు సాంస్కృతిక కార్యక్ర మాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. అనంతరం కళాశాల సావనీర్‌ను ఆవిష్కరించారు. వివిధ ఇంజనీరింగ్ విభాగా లలో రిజొనెన్స్ 2కె 26లో భాగంగా టెక్ టాక్, సమ్మిట్, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ఎక్స్ పో, టెక్నికల్ క్విజ్, సర్క్యూట్ బగ్గింగ్, రోబో రేస్ తదితర అంశాలలో సుమారు 1100 మంది విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఆట పాటలతో 2కె 26 యువగళ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిన ముగింపు సభకు నందకిషోర్, (చీఫ్ జనరల్ మేనేజర్ - ప్రొడక్షన్, ఆఫ్ షోర్ అసెట్, ఓఎన్జిసి కాకినాడ) ముఖ్య అతిథిగా, రమేష్ రావిపూడి, (జనరల్ మేనేజర్ ప్రొడక్షన్స్, ఆఫ్ షోర్ అసెట్, ఓఎన్జిసి) గౌరవ అతిథిగానూ విచ్చేసి వివిధ సాంకేతిక అంశాలలో ప్రతిభ కనబరచిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ బోనం కనకయ్య, చైర్ పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్, ఈవెంట్స్ కన్వీనర్ డాక్టర్ ఏ.ప్రవీణ్, డాక్టర్ కే రాజశేఖర్, ఏవో ఏవైఆర్ వీ ప్రసాద్, వివిధ శాఖధి పతులు పాల్గొన్నారు.

# కరప విద్యార్థులకు మట్టి నమూనా సేకరణపై అవగాహన కార్యక్రమం






**కరప, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్ష విధానాలపై మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరప మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు విద్యార్థులకు మట్టి నమూనాలు సేకరించే సరైన విధానం, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై వివరించారు.

వ్యవసాయ అధికారి పీకేవీ లక్ష్మి, ఎస్టిఎల్ సామర్లకోట ప్రతినిధులు మట్టి నమూనా సేకరణ, పరీక్ష ప్రక్రియలను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాబురావు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం పంటల దిగుబడులు మెరుగుపడాలంటే రైతులు తప్పనిసరిగా భూసార పరీక్ష చేయించుకోవాలని సూచించారు. సమతుల్య పోషకాలు అందే విధంగా ఎరువుల వినియోగం జరగాలని, ఈ విషయంపై విద్యార్థుల ద్వారా రైతులకు అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మట్టి నమూనాలు ఎలా సేకరించాలి, సేకరించిన నమూనా వివరాలను మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్.రాజరాజేశ్వరి, ఏఈఓ వెంకట సతీష్, వీపీఏలు సాయికృష్ణ, ఐశ్వర్య, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# "ఎవరెస్టు బేస్ క్యాంప్" శిక్షణకు రూప సాయిశ్రీ ఎంపిక



**కాజులూరు, (రాజధాని వార్తలు):** ఎవరెస్ట్ బేస్ క్యాంపునకు గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని పితాని రూపా సాయి శ్రీ ఎంపికయ్యారు. హెచ్ ఎం ఎస్ ఎస్ బి సుశీలమణి శుక్రవారం తెలుపుతూ ప్రత్యేక అవసరాల కేటగిరిలో దివ్యాంగుల విభాగంలో "ఎవరెస్టు బేస్ క్యాంప్" శిక్షణకు రూపా సాయి శ్రీ ఎంపిక అయిందన్నారు. గండికోటలో 10 రోజులు జరిగిన ఎంపికలో ఈమె ఎంపిక కాగా ఫిబ్రవరి 23 నుండి మార్చి 6 వరకు లద్దాక్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఎవరెస్టు అధిరోహణకి పంపిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్ది రూపా సాయిశ్రీకి పాఠశాలలో అభినందన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రూపా సాయిశ్రీని, ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్‌గా వెళుతున్న ఎంజే ప్రకాష్ రెడ్డిలను ఎంఈవో 1 డేవిడ్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముద్రే శివశంకర్, సర్పంచ్ పి ప్రసన్న మౌనిక, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, ఉపాధ్యాయులు పీడీ జి సునీల్ కుమార్, పి గంగరాజు, బి సురేష్, ధనలక్ష్మి, జయశీల, రామలక్ష్మి, రత్న కుమారి అభినందనలు తెలిపారు.

# "విండ్ మిల్ "ద్వారా విద్యుత్ ఉత్పత్తి అభినందనీయం

## - ప్రారంభోత్సవంలో డిసిసిబి చైర్మన్



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** గాలితో విద్యుత్ ఉత్పాదన చేసే "విండ్ మిల్" పరికరాన్ని అందుబాటులోనికి తీసుకు రావడం అభినందనీయమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. పెద్దాపురం పట్టణం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వద్ద సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డా. సంకురాత్రి చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన రెండు కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే విండ్ మిల్, సోలార్ ప్యానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తుమ్మల బాబు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా గాలి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే విండ్ మిల్‌ను, సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను ప్రజలకు అతి చెరువులో తక్కువ విద్యుత్ ఉత్పాదన చేసే పరికరాన్ని లక్షలు ఖర్చు పెట్టి వినియోగంలోకి తీసుకు రావడం చాలా గొప్ప విషయమన్నారు. శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కంటి చూపులు ఇవ్వడం సామాజిక బాధ్యతగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అందరికీ స్ఫూర్తినిచ్చే విధంగా సంకురాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. అదేవిధంగా విద్యుత్ అవసరాలతో పాటు ప్రాంతంలో ప్రజలం దరికీ, భవిష్యత్ తరాల వారికి సోలార్, విండ్ మిల్‌ను ఏర్పాటు ద్వారా విద్యుత్ ఉత్పాదన చేసుకుని విద్యుత్ కొరతను నివారించుకోవడం పాటు, ఖర్చులు తగ్గించుకునేందుకు ఇది ఒక గొప్ప స్ఫూర్తని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కౌన్సిలర్ ఓబుల శెట్టి గున్ని, ధరణికోటా యోహాను, బళ్లమూడి హరికృష్ణ, వంగలపూడి సతీష్, టీడీపీ నాయకులు చల్లా బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - జూనియర్ కలశాల ఏర్పాటుకు కృషి చేస్తా : జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి

**గూడూరు, (రాజధాని వార్తలు):** పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు గూడూరు డివిజన్ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేరొన్నారు. గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులు సరస్వతీ పూజ నిర్వహించారు. సరస్వతీ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రావణి రెడ్డి పిల్లలను ఆశీర్వదించి హాల్ టికెట్లను అందించారు. అలాగే పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించిన విశ్రాంతి నావీ ఉద్యోగి భాస్కరరెడ్డికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఇంకా ఆమె చెన్నూరు గ్రామంలో చుట్టూ ఉన్న గ్రామాల నుండి విద్యార్థినులు ఈ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుతున్నారని ఎంతోమంది ఆర్థిక స్థోమత లేక పై చదువులకు కార్పొరేట్



కాలేజీలకు పంపలేకపోతున్నారని, ఈ విషయాన్ని మన శాసనసభ్యులు పాసిం సునీల్ కుమార్ దృష్టికి తీసుకుని వెళ్లి జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ పాఠశాల హెచ్ఎం మామోల, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రెక్కలు విరిగిన విద్యార్థి విప్లవాలు

నిన్న బంగ్లాదేశ్‌లో, మొన్న మయన్మార్‌లో ముగిసిన, మరో పక్షం రోజుల్లో నేపాల్‌లో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికలు దక్షిణాసియా రాజకీయ మనఃస్థితిని నిర్దేశిస్తున్నాయి. ఈ మూడు పార్లమెంటరీ ఎన్నికలు కేవలం ప్రజాస్వామిక పరివర్తనలు మాత్రమే కాదు, అవి విద్యార్థుల తిరుగుబాటుతో సుదీర్ఘంగా కొనసాగిన రాజకీయ అల్లకల్లోల పరిస్థితుల నుంచి పర్యవసించిన చరిత్రాత్మక సంఘటనలు. బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ ఛాత్ర శిబిర్, జాతీయోబాదీ ఛాత్రదళ్ నాయకత్వంలో యువజనులు షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన తిరుగుబాటులో యువనేతలు నహీద్ ఇస్లాం, సర్జిస్ ఆలం కీలకపాత్ర వహించారు. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వాన్ని శాసనోల్లంఘన ఉద్యమం ద్వారా ప్రతిఘటించడంలో విశ్వవిద్యాలయ విద్యార్థులు అగ్రగాములుగా నిలబడ్డారు. ప్రజాస్వామ్య అనుకూల శక్తులు అయిన నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీతోను, నేషనల్ యూనిటీ గవర్నమెంట్‌లోని ప్రజాస్వామ్యవాదులతోను విద్యార్థులు కలసికట్టుగా, 2021లో కుట్రతో అధికారాన్ని కైవసం చేసుకున్న సైనికాధికారులను తీవ్రంగా వ్యతిరేకించారు. నేపాల్‌లో ఉవ్వెత్తున ఎగసిన జెన్-జీ యువజనుల నిరసనలు ప్రభుత్వ వ్యవస్థలోను, సమాజంలోను పెచ్చరిల్లిపోయిన అవినీతిని ప్రతిఘటించి, నిర్మూలించడమే లక్ష్యంగా జరిగాయి. 2008 అనంతరం నేపాల్ రాజకీయాలలో చరిత్ర తిరస్కృతికి గురైన రాజరిక కాలం నాటి కులీన వర్గాలే మళ్లీ పెత్తందారులు కావడాన్ని జెన్-జీ తరం సహించలేకపోయింది. నేపాల్ చరిత్రాత్మక ఉద్యమాల (1990 జన్ ఆందోళన్, 2006 పీపుల్స్ మూవ్‌మెంట్ మొదలైనవి) వలే కాకుండా జెన్-జీ యువజనుల సమీకరణ చాలా నిష్పాక్షికంగా జరిగింది. సామాజిక మాధ్యమాల ద్వారా అపూర్వరీతిలో జెన్-జీ నిరసనకారుల మధ్య సమన్వయం సాధ్యమయింది. రాబోయే ఎన్నికలలో సంప్రదాయ రాజకీయవర్గాలను వ్యతిరేకిస్తున్న శక్తులను పటిష్ఠపరచడంలో యువ ఉద్యమకారులు తీవ్ర కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా 2022లో ఖాట్మండ్ మేయర్ పదవికి ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి బాలెన్ షాకు పూర్తి మద్దతునిస్తున్నారు. సంప్రదాయేతర రాజకీయ శక్తుల వైపు జెన్-జీ మొగ్గు చూపుతోందనడానికి ఇది స్పష్టమైన తార్కాణం. అయితే నేపాల్‌లో జెన్-జీ నిరసనకారులు దేశవ్యాప్త యువజన పార్టీగా సంఘటితం కాలేదు. ఈ మూడు దేశాల- బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్‌లోను యువజనుల నిరసనలు, ఉద్యమాల తరువాతనే ఎన్నికలు జరగడం గమనార్హం. రాజకీయ మార్పులను సాధించడంలో విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతను అది ధ్రువీకరిస్తోంది. ఈ విద్యార్థి ఉద్యమాలు ప్రభుత్వాలను కూల్చివేయడంలో విజయవంతమవుతున్నాయి, సందేహం లేదు. కొత్త పాలకులను ఎన్నుకునేందుకు ఎన్నికల నిర్వహణను అనివార్యం చేయగలుగుతున్నాయి. తీరా ఎన్నికల అనంతరం అధికార వ్యవస్థలను కైవసం చేసుకుంటున్నది మాత్రం సువ్యవస్థిత పార్టీలు, సంప్రదాయ రాజకీయ శక్తులే కావడం విస్మరించలేని వాస్తవం. విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతకు, వాటి రాజకీయ లక్ష్యాల సాధనకు మధ్య ఉన్న అంతరానికి నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సీపీ) ఒక తాజా ఉదాహరణ. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల తిరుగుబాటు నుంచి ప్రభవించిన ఈ పార్టీ కన్వీనర్ నహీద్ ఇస్లాం ఇటీవలి పార్లమెంటరీ ఎన్నికలలో ఢాకా నుంచి విజయం సాధించారు. ఢాకాతో పాటు కేవలం అయిదు స్థానాలలో మాత్రమే ఎన్‌సీపీ విజయం సాధించింది. ఈ యువ విప్లవకారులు ఒక సంఘటిత రాజకీయశక్తిగా ఎందుకు ప్రభవించలేకపోయారు? హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి పోరాటం ఒక తరం మార్పుకు ఆరంభంగా కనిపించింది. అయితే అది ఆరంభంగానే మిగిలిపోయింది. ఎన్నికల పోరాటంలో సంపూర్ణ విజయంగా పర్యవసించలేదు.. బంగ్లా విద్యార్థుల పోరాటం సువ్యవస్థిత పాలక వర్గాలను కదిలించి వేసింది. అయితే వారిని పూర్తిగా రంగం నుంచి తొలగించలేకపోయింది. తారీఖ్ రెహ్మాన్ నాయకత్వంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మళ్లీ ఢాకాలో అధికారానికి వచ్చింది. బంగ్లా సంప్రదాయ పాలక పార్టీలలో అది ఒకటి. మౌలికంగా ప్రగతిశీల కొత్త శక్తులేవీ అధికారానికి రాలేదు. ఇటీవలే ముగిసిన మయన్మార్ ఎన్నికలలో కూడా ఇటువంటి పరిణామాలే చోటు చేసుకున్నాయి. సైన్యం మద్దతు ఉన్న యూనియన్ సాలిడారిటీ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ (యూఎస్‌డీపీ) నిర్ణయాత్మక విజయం సాధించింది. విద్యార్థుల క్రియాశీలత పార్లమెంటరీ పోరాట పద్ధతులుగా పరిణమించలేదు. చారిత్రకంగా మయన్మార్‌లో ప్రభావశీల పౌర రాజకీయ శక్తి నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ. కుట్రతో అధికారంలోకి వచ్చిన సైనికాధికారులు ఆ ప్రజాస్వామిక సంస్థను పూర్తిగా అణచి వేశారు. ఆంగ్‌సాన్ సూకీపైనే ఆధారపడి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని అభివృద్ధి పరచుకోవడంలో ఎన్‌ఎల్‌డీ విఫలమవడం కూడా దాని అణచివేతకు దారితీసింది. సూకీ అధికారంలోకి వచ్చిన తరువాత, 1988 విప్లవంలో ప్రముఖ పాత్ర వహించిన విద్యార్థినాయకులు ఎవరినీ ఆమె ఏ విధంగానూ ప్రోత్సహించలేదు. విద్యార్థి ఉద్యమాలు విశాల సమాజం నుంచి సంపూర్ణ మద్దతును పొందుతున్నాయి. రాజకీయ, పాలనా వ్యవస్థల్లో మౌలిక మార్పుల పట్ల విస్తృత స్థాయిలో ఆశాభావాలను నెలకొల్పుతున్నాయి. విశ్వవిద్యాలయాలు చైతన్యశీల భావాలకు నెలవులు. అక్కడి విద్యార్థి లోకంలో భావవ్యాప్తి శీఘ్రగతిన జరగడం పరిపాటి. వ్యవస్థలను ప్రతిఘటించడంలో ముందుండడమే కాకుండా, ఆ కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే ఎలాంటి చిక్కులనైనా ఎదుర్కోవడానికి వారు సాహసిస్తారు. ఆ సాహస గుణం వల్లే విద్యార్థి ఉద్యమాలు ప్రభావదాయకమూ, సంచలనాత్మకమూ అవుతున్నాయి.

# 48 వార్డులో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న గంకల కవిత అప్పారావు యాదవ్

**- గుడ్ మార్నింగ్ గంకలతో వందల సమస్యల పరిష్కారం : గంకల కవిత అప్పారావు యాదవ్**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 48వ వార్డులో వార్డు ప్రజలకు 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ అభివృద్ధి పనులను నేరుగా దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. గుడ్ మార్నింగ్ గంకల పేరుతో వార్డులో సమస్యలను నేరుగా ప్రజలు వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపుతున్నారు. ఇందులో భాగంగా గురువారం వార్డులో ఏఎస్ఆర్ నగర్‌లో మెయిన్ డ్రైనేజీ నిర్మాణ పనులను నేరుగా పరిశీలించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. పనులను పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్‌కు నాణ్యతలో లోపం లేకుండా నిర్మాణ పనులు చేయాలని సూచనలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అభివృద్ధి పనులను పరిశీలించారు. వార్డులో అధికారులు, ప్రజలతో కలిసి పరుగులు పెడుతూ అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించి పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48వ వార్డులో చేపడుతున్న గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన వినతులను పరిశీలించి జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి జీవీఎంసీ మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వార్డు ప్రజల సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వార్డులో గల ఏఎస్ఆర్ నగర్‌లో మెయిన్ డ్రైనేజీ నిర్మాణ పనుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గంకల కవితా అప్పారావు యాదవ్ పేర్కొన్నారు.

గుడ్ మార్నింగ్ గంకలతో వందల సమస్యల పరిష్కారం అయ్యాయని గంకల కవిత అప్పారావు యాదవ్ తెలి పారు. ఇందులో భాగంగా వార్డు అంతటా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి ప్రజల నుంచి పలు వినతలను స్వీకరించి తక్షణమే ఫోన్ లో అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు. వార్డు అభివృద్ధికు నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న కార్పొరేటర్ గంకల కవితా అప్పారావు యాదవ్‌కు వార్డు ప్రజలు హర్షధ్వనులు తెలిపారు.

# ఘనంగా పెతకంశెట్టి అప్పల నరసింహం 90వ జయంతి వేడుకలు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ పశ్చిమ కార్యాలయం, గోపాలపట్నం నందు ప్రభుత్వ విప్, గణబాబు తండ్రి కీ.శే. పెతకంశెట్టి అప్పల నరసింహం 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి వేడుకల్లో కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు వివిధ సం ఘాల నాయకులు, 1062 సభ్యులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదా నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ మెగా రక్తదానం కార్యక్రమాలను పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విశాఖ నగర మేయర్ శ్రీనివాసరావు ప్రత్యేక అతిధులు అపోలో హాస్పిటల్ సీఈఓ కృష్ణ ప్రసాద్ మరియు టీడీపీ యువనేత మౌర్య సింహ జనసేన నాయకురాలు అంగ దుర్గ ప్రశాంతి సూపరింటెండెంట్ బాలకృష్ణ, కోరమండల్ సంస్థ



నుంచి యూనిట్ హెడ్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ నారాయణ, కార్పొరేటర్స్ దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అప్పన్న సోదరి పైడితల్లమ్మ పరమహోత్సవం - నూతన వస్త్రాలు సమర్పించిన గంట్ల



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సింహాద్రి నాథుడు సోదరి అడవివరంతోపాటు 14 పరిసర గ్రామాల ప్రజలు ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి పరసమహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున సింహాచలం దేవస్థానంకు చెందిన అర్చకులు అమ్మవారిని సుప్ర భాత సేవతో మేలుకొలిపి ఆరాధన గావించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ఈ అమ్మ వారు అప్పన్న చరిత్రలో అత్యంత ప్రాచుర్యం పొందారు. ప్రతి ఏటా సింహాద్రినాథుడు పైడితల్లి అమ్మవారి కుమార్తెను వివాహం ఆడటం ఆనవాయితీగా వస్తుంది. లోక కళ్యాణార్థం నిర్వహించే అప్పన్న వార్షిక కళ్యాణము ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. పైడితల్లి అమ్మవారిని పరస మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామస్తులు భక్తులు అమ్మవారును దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పైడితల్లి అమ్మవారు అత్యంత మహిమాన్వితులని నిరంతరం భక్తులకు అండగా ఉంటారని గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు.

# బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో మత్స్యకారులకు డ్రై ఫిష్ యూనిట్‌లు పంపిణీ

**- మత్స్యకారులతో ప్రత్యేక సదస్సు నిర్వహించిన యూనిట్ సిబ్బంది**




**అల్లవరం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ బి.వి. రాజేష్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌లో కళాశాల పరిశోధనా విభాగంచే రూపొందించిన డ్రై ఫిష్ యూనిట్‌లను గురువారం మత్స్యకారులకు ఉచితంగా అందజేశారు. కేంద్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డి.ఎస్.టి) సంస్థలోని సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్ మెంట్ (సీడ్) విభాగం న్యూఢిల్లీ వారి ఆర్థిక సహాయంతో మత్స్యకారులకు ఎంతగానో ఉపయోగపడే చేపలను ఎండబెట్టే యంత్రానికి కళాశాలలోని పరిశోధనా విభాగం సమిష్టి కృషితో రూపకల్పన చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి మహేశ్వర్ తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఓడలరేవు, కరవాక, గోగన్నమఠం, రామేశ్వరం, రెబ్బనపల్లి, పల్లం, కాట్రేనికోన మొల్లేటి మొగ గ్రామాలకు చెందిన మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సపాల్ డాక్టర్ ఏ ప్రవీణ్, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. రామన్, రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి ఏ.వై ఆర్.వి. ప్రసాద్ సభలో ప్రసంగించారు. ప్రిన్సిపాల్ మహేశ్వర్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం అందించిన ప్రోత్సాహంతో ఈ యంత్రాలను తయారు చేయడం జరిగిందన్నారు. రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ బి.వి.రామన్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం చేపల నాణ్యత పాడవకుండా ఎండబెట్టే యంత్రం ప్రాముఖ్యతను గుర్తించి మత్స్యకారులకు ఉపయోగపడే యంత్రాన్ని తక్కువ ఖర్చుతో రూపొందించామన్నారు. ఈ డ్రై ఫిష్ యంత్రం ద్వారా 20 నుండి 30 కేజీల వరకు పచ్చి చేపలు లేదా రొయ్యలను నాణ్యతతో ఎండబెట్టుకోవచ్చునన్నారు. ఏ విధమైన దుమ్ము, దూళి, మట్టి పడకుండా నూటికి నూరు శాతం పోషక విలువలు దెబ్బతినకుండా హై జెనిక్‌తో ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. అలాగే ఎండు చేపలే కాకుండా విజిటేబుల్స్, కొబ్బరి వంటి అనేక ఉత్పత్తులను ఈ యంత్రం ద్వారా డ్రై చేసుకోవచ్చని ఈ యంత్రం బహుళ ప్రయోజన కారి (మల్టీపర్పస్)గా ఉపయోగపడుతుందన్నారు. సహజంగా మూడు నుంచి నాలుగు రోజులు ఎండే చేపలు, రొయ్యలు ఈ యంత్రం ద్వారా రెండు రోజులలో నాణ్యతతో ఎండుతాయని మత్స్యకారులు వినియోగించుకుని లబ్ధి పొందాలని కోరారు. యంత్రం పనిచేసే విధానాన్ని శ్రీనివాసరావు మత్స్యకారులకు వివరించారు. మత్స్యకారులు తమ చేపలను తక్కువ కాలంలో తక్కువ ఖర్చుతో తక్కువ శ్రమతో చేపల నాణ్యత పాడవకుండా మంచి రేటు పలికే విధంగా సరఫరా చేయవచ్చునని ఈ యంత్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కళాశాలలో రూపొందించిన 15 డ్రై ఫ్రెష్ యూనిట్లను మత్స్యకారులకు చైర్పర్సన్ కనక దుర్గ చేతుల మీదుగా అందజేశారు. యంత్రం రూపొందించడంలో కృషి చేసిన కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ సుజిత్ కుమార్,కె విజయ ప్రసాద్‌లను పరిచయం చేయాగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ బోనం కనకయ్య, చైర్ పర్సన్ బోనం కనకదుర్గ నిర్వాహకులను అభినందించారు.

# నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలి

**- వార్షికోత్సవ వేడుకల్లో ఎంపీ ఉదయ శ్రీనివాస్**



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** నైతిక విలువలు, క్రమశిక్షణ గల విద్య అందించడం విద్యా సంస్థలకు ఎంతైనా అవసరం ఉందని దానికి ఎస్‌కె.కే.ఎం జూనియర్ కళాశాల కృషి చేయడం అభినందనీయమని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు అన్నారు. గురువారం పెద్దాపురం పట్టణం పద్మనాభ కాలనీలో ఉన్న ఎస్.కే.కే.ఎం జూనియర్ కళాశాలలో నిర్వహించిన 28వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడారు. కళాశాల కరస్పాండెంట్ కుంచే చినబాబు, చక్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మంచి నైపుణ్యం, నైతిక విలువలు శ్రద్ధ కలిగిన కళాశాల ఏదైనా ఉందంటే ఎస్ కే కే ఎం జూనియర్ కళాశాల అని కొనియాడారు. మీరు నేర్చుకునే విద్య, నడవడిక కూడా కళాశాలకు మీ తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా ఉండాలని తద్వారా మంచి భవిష్యత్తును సంపాదించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం 9వ వార్డు ఇంచార్జి త్రిపాగిరి పద్ధరాజు, వార్డు కౌన్సిలర్ ఓబిలిశెట్టి గణేష్, త్రిపాగిరి చంద్రముఖి, ధరణికోటా యోహాను, బెందులూరి స్వామి, విజ్జపురెడ్డి రాంబాబు, మలిరెడ్డి బుచ్చిరాజు, పన్నీరు వెంకటేశ్వరవు, పాలిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పూరీ లాంటి వాడు ప్రపంచంలోనే ఇంకొకరు లేరు



టాలీవుడ్ స్టార్ హీరో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తాజాగా డైరెక్టర్ పూరీ జగన్నాథ్ గురించి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రీసెంట్‌గా యూవీ కాన్సెప్ట్ బ్యానర్ నుంచి వచ్చిన కపుల్ ఫ్రెండ్లీ మూవీ టీమ్ తో ప్రభాస్ ముచ్చటించగా, ఆ ఇంటర్వ్యూలో హీరో సంతోష్ శోభన్ తనకు ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ మూవీ అంటే ఎంతో పిచ్చి అని చెప్పారు. అందరికీ బుజ్జిగాడు సినిమా అంటే చాలా ఇష్టమని చెప్తుంటారు కానీ తనకు మాత్రం ఏక్ నిరంజన్ మూవీ అన్నా, ఆ మూవీలోని క్యారెక్టరైజేషన్స్ అన్నా, మీ స్టైలింగ్ అన్నా ఎంతో ఇష్టమని, మిమ్మల్ని కలిసినప్పుడు ఈ మాట చెప్పాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నా అని ప్రభాస్‌తో చెప్పారు. ప్రభాస్ కెరీర్‌లో స్పెషల్ మూవీస్‌గా నిలిచిన రెండు సినిమాలు బుజ్జిగాడు, ఏక్ నిరంజన్ సినిమాల ప్రస్తావనలో భాగంగా ప్రభాస్ పూరీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పూరీ జగన్నాథ్ లాంటి మనిషి రాష్ట్రంలో, దేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా ఉండరు అంటూ ఆయనపై ఉన్న గౌరవాన్ని వెల్లడించారు. ఆయన రాసే డిఫరెంట్ క్యారెక్టర్లు తనను ఎంతగా ఆకట్టుకున్నాయో ప్రభాస్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా బుజ్జిగాడు సినిమా కథ వినగానే తనకు ఆ క్యారెక్టరైజేషన్ విపరీతంగా నచ్చిందని, ఆ టైమ్‌లో తాను ఎవరితో మాట్లాడుతున్నా తెలియకుండా బుజ్జిగాడు క్యారెక్టర్ గురించే మాట్లాడేవాడినని గుర్తు చేసుకున్నారు ప్రభాస్. పూరీ రాసే క్యారెక్టర్లను ఎవరూ ఇమిటేట్ చేయలేరని, వాటిలో ఓ స్పెషల్ యాటిట్యూడ్, ఎనర్జీ, మాస్ అప్పీల్ ఉంటాయన్నారు ప్రభాస్. ఏక్ నిరంజన్ సినిమా అంటే కూడా తనకెంతో ఇష్టమని, ఆ సినిమాలో ఉండే డైలాగ్స్ నెక్స్ట్ లెవెల్లో ఉంటాయని, అబ్బాయిలు కూడా ఏడుస్తారా అనే డైలాగ్ అంటే తనకు బాగా ఇష్టమని, ఆ మూవీలో విలన్ క్యారెక్టర్‌కు కూడా పూరీ ఎంతో మంచి డైలాగ్స్‌ను రాశారని, తర్వాత ఆ డైలాగ్స్ బాలీవుడ్‌లో వచ్చిన దబాంగ్ మూవీలో కూడా వాడుకున్నారని, సోనూ సూద్ పూరీకి కాల్ చేసి ఆ డైలాగ్స్ వాడుకోవచ్చా అని అడిగితే పూరీ అందులో ఏముంది వాడుకోమన్నాడని, అతను రాసే డైలాగ్స్‌కు అంతటి క్రేజ్ ఉందని ప్రభాస్ పేర్కొన్నారు. పూరీ విషయంలో ప్రభాస్ చెప్పింది ముమ్మాటికీ వాస్తవమే. పూరీ కాస్త ఫోకస్ చేసి కథను రాసుకోవాలే కానీ ఆ మూవీతో పూరీ ఎంతో మ్యాజిక్ చేయగలరు.

అంతటి టాలెంట్ పూరీ సొంతం. ఇప్పుడంటే పూరీ కెరీర్‌లో కాస్త వెనుకంజలో ఉన్నారు కానీ ఒకప్పుడు ఆయన తీసే సినిమాలు, ఆ సినిమాలకు ఉండే క్రేజ్, ఫాలో యంగ్ పూర్తిగా వేరు. అందుకే బుజ్జిగాడు, ఏక్ నిరంజన్ సినిమాలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. పూరీ గురించి అంత గొప్పగా చెప్తున్న ప్రభాస్ ఫ్యూచర్‌లో మరోసారి అతనితో కలిసి వర్క్ చేసే అవకాశముంటుందేమో చూడాలి.

# రష్మిక అమ్మాయిని లవ్ చేస్తుందా?



బాలీవుడ్‌లో ఒకప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేసిన కాక్ టెయిల్ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ వస్తోంది. షాహిద్ కపూర్, కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కాక్ టెయిల్ 2 మీద సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో నటీనటుల పాత్రల గురించి వస్తున్న ఒక వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని అందరూ అనుకుంటున్న తరుణంలో ఒక షాకింగ్ లీక్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో రష్మిక మందన్న, కృతి సనన్ స్వలింగ ప్రేమికులుగా కనిపించబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. బాలీవుడ్ మీడియాలో వస్తున్న ఈ వార్త విన్న అభిమానులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే రష్మిక కెరీర్‌లో ఇది ఒక మోస్ట్ ఛాలెంజింగ్ రోల్ అవుతుందని చెప్పాలి. ఇలాంటి వెరైటీ కాన్సెప్ట్‌తో సినిమా వస్తుండటంతో అంచనాలు అప్పుడే పెరిగిపోయాయి. మొదటి పార్ట్‌లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొనే, డయానా పెంటీ మధ్య నడిచే లవ్ స్టోరీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. దానికి భిన్నంగా హోమీ అదజానియా ఈ సీక్వెల్‌ను చాలా బోల్డ్‌గా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జనరేషన్‌లో మారుతున్న రిలేషన్షిప్స్ నేపథ్యంలో ఈ కథ సాగబోతోందట. లవ్ రంజన్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తి కావడంతో ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. యూరప్, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో షూటింగ్ కంప్లీట్ చేసుకుంటున్న ఈ మూవీని సెప్టెంబర్ 2026లో రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కృతి సనన్ కూడా ఈ సినిమా విజువల్స్ చాలా ఫ్రెష్‌గా ఉండబోతున్నాయని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. నేటి తరం ఆలోచనలకు తగ్గట్టుగా ఈ సినిమా ఉంటుందని హింట్ ఇచ్చారు. అయితే రష్మిక పాత్ర గురించి వస్తున్న ఈ రూమర్ల మీద చిత్ర యూనిట్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. బాలీవుడ్ పోర్టల్స్‌లో మాత్రం ఈ వార్త తెగ హల్చల్ చేస్తోంది. షాహిద్ కపూర్ పాత్ర కూడా ఇందులో చాలా విభిన్నంగా ఉంటుందని సమాచారం. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ మీద అటు బాలీవుడ్‌తో పాటు ఇటు టాలీవుడ్ ఆడియన్స్‌లో కూడా క్యూరియాసిటీ నెలకొంది. సెప్టెంబర్ రిలీజ్ కాబట్టి ఇంకా చాలా టైమ్ ఉంది. ఈలోపు సినిమా నుంచి వచ్చే టీజర్ లేదా ట్రైలర్‌తో రష్మిక క్యారెక్టర్ మీద ఉన్న సస్పెన్స్ వీడే ఛాన్స్ ఉంది. కేవలం రూమర్లతోనే ఇంత బజ్ క్రియేట్ అవుతుందంటే, ఇక ప్రమోషన్లు మొదలైన తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రష్మిక ఈ బోల్డ్ స్టెప్ తీసుకుందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

# సిద్దు, నవీన్‌ల దారిలో రామ్...!



ఎనర్జిటిక్ స్టార్ రామ్ గత కొన్నాళ్లుగా సక్సెస్ కోసం చేయని ప్రయత్నం లేదు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఆ స్థాయి విజయం రామ్ చూడలేదు. గత నాలుగు ఐదేళ్లుగా రామ్ చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద వర్కౌట్ కావడం లేదు. గత ఏడాది 'ఆంధ్రా కింగ్ తాలూక' సినిమాతో రామ్ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమాకు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. రివ్యూలు కూడా పాజిటివ్‌గానే ఉన్నాయి. రామ్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. దర్శకుడి యొక్క పనితనంకి కూడా మంచి మార్కులు పడ్డాయి. స్క్రీన్ ప్లే బాగుందని అంతా మెచ్చుకున్నారు. కానీ సినిమాకు కలెక్షన్స్ మాత్రం రాలేదు. చాలా మంది ఓటీటీలో సినిమాను చూసి వావ్ అన్నారు కానీ, థియేట్రికల్ రన్ సమయంలో మాత్రం అటువైపు వెళ్లలేదు. సినిమాకు ఎంత పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినా ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేద్దాం అన్నట్లుగానే ఉన్నారు. ఆంధ్రా కింగ్ తాలూక సినిమా... ఆంధ్రా కింగ్ తాలూక సినిమా తర్వాత రామ్ సన్నిహితుల వద్ద చాలా ఆవేదన వ్యక్తం చేశాడని ఇండస్ట్రీ వర్గాల టాక్. ఆ సినిమా తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న రామ్ తిరిగి కొత్త సినిమా పనిలో పడ్డట్లుగా తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం తనకు నమ్మకస్తుడు అయిన దర్శకుడు కిషోర్ తిరుమల వద్ద రామ్ ఒక కథను తీసుకున్నాడట. ఆ కథతో పాటు మరో కథను రామ్ ఇప్పుడు డెవలప్ చేసే పనిలో ఉన్నాడు. రెండు కథలపై వర్క్ జరుగుతోంది. రామ్‌కి ఒక రైటింగ్ టీమ్ ఉంటుంది. ఆ టీమ్ ఇప్పుడు ఆ రెండు కథలను ఫైనల్ చేసే విధంగా సిట్టింగ్స్‌లో ఉన్నారు. ఇక్కడ చెప్పుకోవద్ద విషయం ఏంటంటే కథ చర్చల్లో రామ్ ప్రధానంగా పాల్గొంటున్నాడు. అధికారికంగా ఈ సినిమాకు రామ్ రైటర్‌గా వ్యవహరించబోతున్నట్లుగా ఆయన సన్నిహితులు, మీడియా సర్కిల్స్ వారి ద్వారా సమాచారం అందుతోంది. ఇప్పటికే నవీన్ పొలిశెట్టి, సిద్దు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోలు కథ విషయంలో చాలా ఇన్వాల్వ్ అవుతారు. అంతేకాకుండా రైటింగ్ విషయంలో ఇద్దరు హీరోలు పూర్తి ఇన్వాల్వ్‌మెంట్ అవుతారని టాక్ ఉంది. టైటిల్ కార్డ్ పడకున్నా దర్శకత్వం సైతం ఈ హీరోలు చేస్తారు అనే టాక్ ఉంది. ఆ విషయం పక్కన పెడితే ఇప్పుడు రామ్ కూడా రైటింగ్ పై పూర్తి ఫోకస్ పెట్టాడని తెలుస్తోంది. చాలా సినిమాలు చేసిన అనుభవం ఉన్న రామ్‌కి రైటింగ్‌పై పట్టు ఉండటం చాలా కామన్ విషయం. అయితే పూర్తి ఇన్వాల్వ్‌మెంట్‌తో రైటింగ్ పై దృష్టి పెట్టడం ఎంతవరకు సాధ్యం అని కొందరు భావిస్తున్నారు. సినిమా షూటింగ్‌కి ముందు స్క్రిప్ట్ విషయంలో రామ్ ఇన్వాల్వ్‌మెంట్ ఉంటే మేకింగ్ సమయంలోనూ ఆయన ఇన్వాల్వ్‌మెంట్ ఉండే అవకాశం ఉంటుందని కొందరు అంటున్నారు. ఇప్పటి వరకు రామ్ తదుపరి సినిమా దర్శకుడు ఎవరు అనే విషయంలో క్లారిటీ రాలేదు.

# యశ్ 'టాక్సిక్' టీజర్.. ఈసారి కూడా అదే ఊచకోత



చాలా కాలంగా ఎదురు చూస్తున్న రాకింగ్ స్టార్ యశ్ 'టాక్సిక్' సినిమాకు సంబంధించిన తెలుగు టీజర్ వచ్చేసింది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా యశ్ గత సినిమాల కంటే కాస్త భిన్నంగా, మరింత వైలెంట్‌గా ఉండే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. టీజర్‌లోని విజువల్స్ చూస్తుంటే ఒక రకమైన డార్క్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను చూపించనున్నట్లు అర్థమవుతోంది. టీజర్‌లో యశ్ ఎంట్రీ సీన్ చాలా స్టైలిష్‌గా ప్లాన్ చేశారు. ముఖ్యంగా చేతిలో సిగరెట్ పట్టుకుని, గంభీరమైన వాయిస్‌తో ఆయన చెప్పిన "వెన్ ఐ సే.. ఇట్స్ ఓవర్" అనే డైలాగ్ ఫ్యాన్స్‌కు బాగా కనెక్ట్ అయ్యేలా ఉంది. కేవలం గ్లామర్ కోసమే కాకుండా, క్యారెక్టర్‌లోని డెప్త్‌ని చూపించేందుకు యశ్ బాడీ లాంగ్వేజ్‌ను చక్కగా వాడుకున్నారు. ఒక బాత్ టబ్‌లో కూర్చుని బ్యాక్ సైడ్ నుండి కనిపించే విజువల్స్, అతని కళ్లలోని ఎరుపుదనం సినిమాలో డోస్ గట్టిగానే ఉంటుందని చెబుతున్నాయి. టీజర్‌లోని యాక్షన్ సీక్వెన్స్, డార్క్ సెట్టింగ్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ముఖ్యంగా సర్కస్ టెంట్‌లో జరిగే ఫైట్ సీన్స్, గొడ్డలితో చేసే విధ్వంసం వంటివి విజువల్‌గా చాలా రాగా ఉన్నాయి. ఒక సీన్‌లో కిల్లర్ క్లౌన్ మాస్క్ వేసుకున్న వ్యక్తి తల నరికే విజువల్ చూస్తుంటే, గీతూ మోహన్ దాస్ ఈసారి వైలెన్స్ విషయంలో ఎక్కడా తగ్గలేదనిపిస్తోంది. అయితే ఇది కేవలం మాస్ ఆడియన్స్‌కే కాకుండా, స్టైలిష్ యాక్షన్ ఇష్టపడే వారికి కూడా నచ్చేలా ఉంది. రవి బస్రూర్ తనదైన మార్క్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో టీజర్‌ను మరో లెవల్‌కి తీసుకెళ్లారు. డైలాగ్స్‌లో యశ్ వాయిస్ బేస్ సినిమా మూడ్‌ను పర్ఫెక్ట్‌గా ఎలివేట్ చేసింది. చివర్లో "ఐ యామ్ హోమ్.. డాడీ" అని చెప్పే డైలాగ్ వెనుక ఏదో పెద్ద ఎమోషనల్ ఫ్లాష్ బ్యాక్ ఉందనే ఆసక్తిని కలిగించింది. ఇది కేవలం ఒక రివెంజ్ డ్రామా మాత్రమే కాకుండా, డెప్త్ కథాంశం ఉంటుందనే నమ్మకాన్ని ఇస్తోంది.

టీజర్‌లోని కొన్ని సీన్స్ చూస్తుంటే ఇది కేవలం లోకల్ కథ మాత్రమే కాకుండా, విదేశీ నేపథ్యంలో సాగే క్రైమ్ నెట్‌వర్క్ అనిపిస్తోంది. చైనీస్ ల్యాంతర్లు, డిఫరెంట్ లొకేషన్స్ సినిమా గ్రాండియర్ ను చూపిస్తున్నాయి. అయితే 'కెజిఎఫ్'తో యశ్‌కు వచ్చిన క్రేజ్‌ను ఈ సినిమా ఎంతవరకు మ్యాచ్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. టీజర్‌లో చూపించిన మేకింగ్ వాల్యూస్ మాత్రం వరల్డ్ క్లాస్ రేంజ్‌లో ఉన్నాయి. 'టాక్సిక్' టీజర్ సినిమాపై ఉన్న పాజిటివ్ బజ్ ని కంటిన్యూ చేయడంలో సక్సెస్ అయింది. మార్చి 19న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కాబోతోంది. రణవీర్ సింగ్ 'ధురంధర్ 2'తో క్లాష్ ఉన్నా, యశ్ టీజర్‌లోని కాన్ఫిడెన్స్ చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఇచ్చేలా కనిపిస్తోంది. మరి ఈ 'టాక్సిక్' మ్యాజిక్ థియేటర్లలో ఏ రేంజ్‌లో వర్కవుట్ అవుతుందో చూడాలి.

# అన్నా నేహా థామస్‌కు నటరాజ పురస్కారం

## - పల్లవించిన పదనిసలు.. పరవళ్లు తొక్కిన పదనర్తనలు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా సీతం కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక వైభవం కన్నుల పండుగగా, వీనుల విందుగా సాగింది. పదనిసలు పల్లవించాయి. పదనర్తనలు పరవళ్లు తొక్కాయి. ప్రముఖ వీణ, గాత్ర విద్వాంసురాలు శైలజా కుమారి నేతృత్వంలో మహాత్మా జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. గాయత్రి నృత్య దర్శకత్వంలో వరలక్ష్మీ త్యాగరాజ సంగీత కళాశాల విద్యార్థులు తమ నాట్యంతో, హర్షిత నృత్య దర్శకత్వంలో గీతాంజలి పాఠశాల విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ఆద్యంతం అలరించారు. నంది అవార్డు పురస్కార గ్రహీత దాసరి తిరుపతినాయుడు, కాగుపాటి నారాయణమూర్తి, ఎం.వి.సుధాకర్ పట్నాయక్‌లు హృద్యమైన పద్యాలను ఆలపించారు. కార్యక్రమంలో ముందుగా సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రాంగణంలో ప్రముఖ చిత్రకారుడు లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత పి రాజేశ్వరరావు పెన్సిల్ స్కెచ్‌లతో తీర్చిదిద్దిన మాయాబజార్ కళాఖండాల చిత్ర ప్రదర్శనను డాక్టర్ ఎం శశిభూషణరావు ప్రారంభించారు. ప్రధాన వక్తగా వ్యవహరించిన నాలుగు ఎస్తుల రాజు తెలుగు భాష గొప్పతనాన్ని, మాతృభాష మాధుర్యాన్ని, పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను వివరించారు. రేపటి తరం భవిష్యత్తుకు మంచి పుస్తకాలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలలో నృత్య ప్రదర్శనలు గావిస్తూ విజయనగరం ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్న అన్నా నేహా అన్నాథామస్‌కు ప్రముఖ సంగీత విద్వాంసురాలు లక్ష్మీరామదాసు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ శశిభూషణరావు, సమాఖ్య అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణతో కలసి ఘంటసాల సంగీత సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ నటరాజ పురస్కారాన్ని ప్రదానం చేసారు. అన్నా నేహా థామస్ నృత్య ప్రదర్శనకు ప్రేక్షకులందరూ పరవశులయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ముళ్ళపూడి సుభద్ర దేవి, మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి కళావతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి, విజయనగరంలో కంప్యూటర్ విద్యకు పితామహుడుగా గుర్తింపు పొందిన డిమ్స్ కంప్యూటర్స్ రాజు, ప్రముఖ వ్యాపారవేత్త డి వి సత్యనారాయణ, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఉత్తరాంధ్ర అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగ అధిపతి డాక్టర్ వరూధిని సమన్వయకర్తగా వ్యవహరించారు.

# అన్ని వర్గాలకు సముచిత స్థానకల్పనే సోషల్ జస్టిస్ ముఖ్య ఉద్దేశ్యం


## - మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సమాజంలో గల సకల వర్గాలకు సముచిత స్థానం కల్పించాలన్నదే సోషల్ జస్టిస్ యొక్క ముఖ్య ఉద్దేశం అని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బోడసింగిపేట ఫంక్షన్ హాల్‌లో సోషల్ జస్టిస్ (సామాజిక న్యాయం) దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ఏ విజయ రాజ్ కుమార్ మాట్లాడుతూ, కులము మతము, లింగ, వర్ణ బేధాలు లేకుండా సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, అవకాశాలు, వనరులు కల్పించబడ్డాయి అన్నారు. న్యాయబద్ధమైన సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

# కూనేరు రామభద్రపురం పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ


## - రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా మెలగాలి - విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**కొమరాడ, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ వైద్యం పేదలకు వరమని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందడమే ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా మెలగాలని, సత్వరమే చికిత్స అందించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శుక్రవారం కొమరాడ మండలం కూనేరు రామభద్రపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి సిబ్బంది బయోమెట్రిక్ హాజరును, విధులకు హాజరైన తీరును జె.సి. స్వయంగా పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఫార్మసీని సందర్శించి అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. గడువు ముగిసిన మందులు ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం మరియు వ్యాక్సినేషన్ ప్రక్రియ గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ప్రాంగణం, వార్డులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలోని మందుల నిల్వలు మరియు వ్యాక్సిన్ల భద్రతను స్వయంగా పరిశీలించారు. రోగులకు అవసరమైన అత్యవసర మందులు, యాంటీబయోటిక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. మందుల కొరత లేకుండా చూడాలని, స్టాక్ అయిపోకముందే ఇండెంట్ పంపాలని ఆదేశించారు.వ్యాక్సిన్లు, ఇంజెక్షన్లు నిల్వ చేసే ఫ్రిడ్జిను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్దేశించిన ఉష్ణోగ్రత నిర్వహించ బడుతుందో లేదో తనిఖీ చేశారు. వ్యాక్సిన్ల సామర్థ్యం దెబ్బతినకుండా కోల్డ్ చైన్ వ్యవస్థను పటిష్టంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో స్థానిక వైద్యాధికారులు, ఫార్మసిస్టు, ఆరోగ్య కార్యకర్తలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నవశక్తి దేవతల ఆలయముల సముదాయము పునః ప్రారంభ వైభవంలో సిరమ్మ





**భీమిలి, (రాజధాని వార్తలు):** భీమిలిలో శ్రీశ్రీశ్రీ నవశక్తి దేవతల ఆలయముల సముదాయం పునః ప్రారంభ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. 4వ వార్డ్ కార్పొరేటర్ దవులపల్లి కొండబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. ఆలయ నిర్వహకులు సిరమ్మకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఖాదర్ బాబా దర్బార్‌లో రంజాన్ దో దిన్ ఇఫ్తార్ విందు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం బాబామెట్ట హజరత్ ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ లో ముతవల్లి డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) ఆధ్వర్యంలో దో దిన్ ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠోరమైన ఉపవాస దీక్షలను ఆచరించడం రంజాన్‌లో గల ఆధ్యాత్మిక విశిష్టత. సూర్యాస్తమయం తర్వాత ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షను విరమిస్తారు.

ప్రతీ ఏటా ఖాదర్ బాబా దర్గార్ షరీఫ్‌లో జరిగే ఈ ఇఫ్తార్ విందులో అధిక సంఖ్యలో ఉపవాసకులు పాల్గొని ఇఫ్తార్ ను స్వీకరిస్తూ ఉంటారు. రెండో రోజు ఇఫ్తార్ విందును ఖలీల్ బాబు తనయుడు ముహమ్మద్ అహ్మద్ బాబు తన చేతుల మీదుగా అందించారు.

# నాణ్యమైన సేవలు అందించకుంటే చర్యలు తప్పవు

## - వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం - ఆకస్మిక తనిఖీల్లో జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరిక






**కొమరాడ, (రాజధాని వార్తలు):** వినియోగదారులకు సరైన తూకాలు మరియు నాణ్యమైన సేవలు అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. కొమరాడ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా గ్యాస్ ఏజెన్సీలు మరియు పెట్రోల్ బంకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని నిత్యావసర వస్తువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా సహించేది లేదన్నారు. నిరంతరం నిఘా ఉంచాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. మొదటగా కొమరాడలోని లోకేష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని జె.సి సందర్శించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, సిలిండర్ల నిల్వలను తనిఖీ చేశారు. వినియోగదారులకు పంపిణీ చేసే ప్రతి సిలిండర్‌ను తప్పనిసరిగా తూకం వేసి డెలివరీ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేసినా, తూకంలో తేడాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రాజలక్ష్మి ఫిలింగ్ స్టేషన్‌తో పాటు మరికొన్ని పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జె.సి స్వయంగా పెట్రోల్, డీజిల్ నాణ్యతను మరియు తూకాలను పరీక్షించారు. ఇంధనంలో కల్తీ జరగకుండా ఎప్పటికప్పుడు డెన్సిటీ పరీక్షలు నిర్వహించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. బంకుల్లో వినియోగదారులకు అవసరమైన తాగునీరు, గాలి మరియు మరుగుదొడ్ల సౌకర్యం ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పౌరసరఫరాల శాఖ, తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొలంబడి కార్యక్రమంతో రైతుకు అధిక ఆదాయం : ఏ.డి.ఏ నిర్మల జ్యోతి

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పొలంబడి కార్యక్రమం ద్వారా తాను పండించిన పంటకు రైతు ఆదాయం పొందగలడని, ఆ విధంగా ఆదాయం పొందడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్థానిక వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నిర్మల జ్యోతి అన్నారు. గజపతినగరం మండలంలోని కొత్త బగ్గాశీ గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ నిర్మల జ్యోతి మాట్లాడుతూ రైతులకు అనేక సూచనలు, సలహాలు అందించారు. రైతులు వ్యవసాయ శాఖ వారు నిర్దేశించిన విధంగా పురుగుమందులు, ఎరువులు వాడడం ద్వారా అనవసర ఖర్చులు తగ్గించుకోవచ్చని ఆమె అన్నారు. అలాగే రైతులు పండించిన పంటను ఉత్పత్తి దారుల సంఘాలు (ఎఫ్.పి.ఓ) ద్వారా మాపింగ్ చేయించి, పండిన పంటను ప్రభుత్వం మద్దతు ధర కన్నా అధిక ధరకు అమ్మేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వరి పంట కోతకు ముందుగా నమూనాలు సేకరించి బెంగళూరుకు పంపడం జరుగుతుందన్నారు. పరీక్షలు అనంతరం రైతు నమూనాలు నిర్దేశించిన ఎరువులు, పురుగు మందులు




మోతాదుకు లోబడి ఉంటే ఐఎస్ఐ స్టాండర్డ్స్ ప్రకారం అ రైతు పేరు, సర్వే నెంబర్ ప్రకారం నాణ్యత సర్టిఫికెట్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సర్టిఫికెట్ ఆధారంగా సంబంధిత ఎఫ్పిఓ ద్వారా రైతు తన పంటను, మద్దతు ధర కన్నా ఎక్కువకు అమ్ముకోవచ్చు అన్నారు. ఇలా రైతు ఆరోగ్య వంతమైన పంట పండించి, అధిక ఆదాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ సహాయకులు దేముడు, ప్రసాద్, రైతులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇంటికో మహిళా పారిశ్రామికవేత్త తయారు చేయడం సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టి 25 ఏళ్లు పూర్తి కావస్తుంది - మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా సంఘాల సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించుకోబోతున్నాం - ప్రతి ఇంటి నుండి ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే నవసమాజ నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో మెప్మా ఆర్థిక సహాయంతో స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శారీ రోలింగ్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు డ్వాక్రా సంఘాలకు శ్రీకారం 25 ఏళ్లు పూర్తి కావస్తుండటం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా సంఘాల విజయాలను పురస్కరించుకొని సిల్వర్ జూబ్లీ వేడుక లను ఘనంగా జరుపుకోబోతున్నామని ఆమె వెల్లడించారు. నాడు చంద్రబాబు నాయుడు వేసిన డ్వాక్రా సంఘాల పునాది నేడు మహిళల ఆత్మగౌరవానికి మరియు ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు పొదుపు సంఘాలలో సభ్యులై నేడు స్వయం ఉపాధి రంగాల్లో రాణించడం మహిళా సాధికారతకు నిదర్శనం అన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. పొదుపు మహిళల ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డి పాలెంలో ప్రారంభించిన ఈ శారీ రోలింగ్ సెంటర్ దినదినాభివృద్ధి చెంది మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆదర్శం కావాలన్నారు. మెప్మా ద్వారా పొదుపు సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారు సొంతంగా వ్యాపారాలు చేసుకునేలా ప్రభుత్వం నిరంతరం ప్రోత్సహిస్తుందని హామీ ఇచ్చారు. మార్చి 8 నుంచి డ్వాక్రా మహిళల కోసం ప్రత్యేక రుణ పథకాలను ప్రభుత్వం అమలు చేయబోతోందని ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, పటాన్ నస్రీన్, టిడిపి జిల్లా ఉపాధ్య క్షులు ఎం.వి.శేషయ్య, నగర అధ్యక్షులు శ్రీనివాసులు, జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, బుచ్చిరెడ్డి పాలెం పట్టణ కౌన్సిలర్లు మరియు తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా కష్టపడి చదవాలి : నుడా చైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా అందరూ కష్టపడి చదవాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏసీ నగర్ లోని మల్లెల సంజీవయ్య మెమోరియల్ స్కూల్లో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ మీట్లో సతీమణి సంధ్యారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను కోటంరెడ్డి ఘనంగా సాగించారు. వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో నందమూరి బాలకృష్ణ సేవా సమితి పేరు మీద లక్ష రూపాయల విలువ చేసే స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ఈ పాఠశాలను దత్తత తీసుకున్న మాజీ కౌన్సిలర్ కోటంరెడ్డి సంధ్యాను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలలోనే కాకుండా విద్యలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తూర్పు ప్రాంతానికి పెన్నా నీళ్ళు తీసుకురావాలని ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిన రోజులు గుర్తు వస్తున్నాయనీ ఆయన అన్నారు. ఎంపీ నిధులతో స్టాఫ్ రూమ్, వాష్ రూమ్ ను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి నారాయణ సహకారంతో 12 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. తమ కుటుంబానికి ఈ స్కూల్ సెంటిమెంట్ అని.. దీన్ని అన్ని విధాలా అభివృద్ధి చెయ్యడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హెడ్ మాస్టర్ మురళి కృష్ణ, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, పసుపులేటి మల్లికార్జున, సుభాన్ భాష డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు లైన్స్ క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, పసుపులేటి మల్లికార్జున, సుభాన్ భాష డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర కమిటీలో జిల్లా వాసి

**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ మరియు అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు ఘనంగా గురువారం నాడు నిర్వహిం చారు. ఈ ఎన్నికలలో నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కమిటీలో నెల్లూరు జిల్లా డివిజనల్ సబ్ ట్రెజరీలో సహాయ ఖజానా అధికా రిగా విధులు నిర్వర్తిస్తున్న సయ్యద్ వహీదుద్దీన్ రెహమాన్‌ను ఏకగ్రీవంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెజరీ ఉద్యోగుల సంక్షేమానికి తాను కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా నెల్లూరు జిల్లా వాసి రెహమాన్‌కు రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కడంతో సహచర ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం చంద్రబాబు నాయుడుకి ఆహ్వానం పలికిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**- ఉదయం ఏఐ సమ్మిట్‌లో పాల్గొననున్న సీఎం**
**- అనంతరం వివిధ సంస్థల ప్రతినిధులతో భేటీ**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అంతర్జాతీయ స్థాయిలో ఢిల్లీలోని భారత్ మండపంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొనేందుకు ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ విమానాశ్రయానికి చేరుకున్న సీఎంకు ఎంపీ ఆహ్వానం పలికారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఏపీకి పెట్టుబడులు, సంస్థలు సాధించేలా సీఎం చంద్రబాబు పర్యటన సాగనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు నైపుణ్యాలు కల్పించేలా ప్రతిష్టాత్మక ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది.

ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటు కోసం యూనిసీఫ్ సంస్థతోనూ ఒప్పందం జరుగనుంది. ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రకటన, అనంతరం క్వాంటెలా ఇంక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీధర్ గాంధీతోనూ సమావేశం, వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించే రౌండ్ టేబుల్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఏఐ సమ్మిట్ వేదిక వద్దే యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ప్రతినిధి బృందంతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అనంతరం అరామ్కో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ అయితుకైర్, అడోబ్ సీఈఓ శాంతనూ నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలేతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం కానున్నారు.

# "కాకాణికి మరోసారి పోలీసులు నోటీసులు"





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సాయిరాం నగర్‌లోని మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి చేరుకుని మరోసారి నోటీసులు అందజేసిన పోలీసులు. ఫిబ్రవరి 24వ తేదీ నెల్లూరు రూరల్ డిఎస్పి కార్యాలయంలో విచారణకు హాజరు కావలసిందిగా నోటీసులు జారీ చేసిన కోవూరు పోలీసులు. ఫిబ్రవరి 14వ తేదీ నాడు కోవూరు స్టేషన్‌కి రావాలని నోటీసులు జారీ చేసిన పోలీసులు, అటు పిమ్మట 14వ తేదీ రావాల్సిన అవసరం లేదని, 19 తేదీ నాడు ఇంటి దగ్గరే విచారిస్తామని, రెండోసారి నోటీసులు అందజేశారు. ఫిబ్రవరి 19 తేదీనాడు కాకాణి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎదురు చూసినా, పోలీసులు రాకపోవడంతో తన రోజు వారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మరలా పోలీసులు ఈరోజు (20 తేది) నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ కార్యాలయంకి విచారణ రావలసిందిగా నోటీసులు అందజేశారు. పోలీసులు అందజేసిన నోటీసులలో ఒకవేళ 24వ తేదీ ఏదైనా పనులు ఉంటే, మరొక తేదీ సూచించమని కాకాణిని కోరిన పోలీసులు. కాకాణి ఇప్పటికే తాను పోలీస్ కేసులకు భయపడేది లేదని, విచారణకు హాజర వుతానని ప్రకటించిన విషయం తెలిసిందే.

# మాజీ మంత్రి కాకాణి కుటుంబంపై రాజకీయ కక్ష సాధింపు : సమీర్ ఖాన్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాజీ మంత్రివర్యులు మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి కుటుంబంపై రాజకీయ కక్ష సాధింపులు తగవని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ఇంటలె క్చువల్ ఫోరం అధికార ప్రతినిధి సమీర్‌ఖాన్ సూచించారు. వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావే శంలో మాట్లాడిన ఆయన ఒక ముస్లిం మైనారిటీ కుటుంబానికి జరిగిన అన్యాయం పైన రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు.

క్రోలింగ్ పాయింట్స్:

కోవూరు నియోజకవర్గంలోని గుమ్మల దెబ్బకు చెందిన ఒక పేద ముస్లిం కుటుంబంలో చిన్న పాపపై అఘాయిత్యం జరిగి పాప చనిపోయింది. నెల్లూరు జిజిహెచ్‌లో సరైన వైద్యం అందకపోవడంతో చెన్నైకి తరలించిన ఫలితం లేకపోయింది. ఈ సంఘటన విషయంలో ప్రభుత్వం స్పందించిన తీరు చాలా బాధ కలిగించింది. సరైన సమయంలో స్పందించి మెరుగైన వైద్యం అందించి ఉంటే ఆ పాప ప్రాణాలు నిలబడే అవకాశం ఉండేది. పేద కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి మాజీ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి వెళ్తే ఆయనపై కేసులు బనాయించి నోటీసులు ఇచ్చి వేధిస్తున్నారు. అదే కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక శాసనసభ్యురాలు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్, టిడిపి నాయకులు కలిసి వారి ఇంట్లోనే పరామర్శిస్తే వారిపై ఎటువంటి కేసులు లేవు. టిడిపి నేతలు పరామర్శించినప్పుడు లేని కేసులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెళితే ఎందుకు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముస్లింల ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే మర్చిపోయారు. మైనారిటీలకు అందాల్సిన కీలకమైన పథకాలను అన్నిటిని ఈ ప్రభుత్వం నిలిపి వేసింది. పేద ముస్లింలకు పెళ్లి కానుకగా ఇచ్చే దుల్హన్ పథకం ఎక్కడ. రెండు సంవత్సరాలుగా రంజాన్ తోఫా ఇవ్వడం లేదు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందే విదేశీ విద్యా దీవెన మరియు ఇతర స్కాలర్‌షిప్‌లు నిలిచిపోయాయి. మసీదు కమిటీలలో తెలుగుదేశం నాయకుల రాజకీయ పెత్తనం పెరిగిపోయింది. మసీదు కమిటీల్లో మత పెద్దలకు బదులుగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను నియమిస్తున్నారు. మసీదులలో రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదు ఇది తెలుగుదేశం నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనం. అధికారమనేది శాశ్వతం కాదు, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వాడుకొని ప్రజలకు సేవ చేయాల తప్ప ఇబ్బంది పెట్టకూడదు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అన్నదాత సుఖీభవ నిధులు వెంటనే విడుదల చేయాలి : ఎం.రాజశేఖర్





**కరప, (రాజధాని వార్తలు):** అన్నదాత సుఖీభవ పథకం కింద కౌలు రైతులకు ఇవ్వాల్సిన రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ డిమాండ్ చేశారు. నూతన కౌలు చట్టాన్ని రూపొందించాలని కోరుతూ ఈ నెల 23, 24 తేదీల్లో కలెక్టరేట్ వద్ద దీక్ష చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా కరప మండలంలో అరట్లకట్ట, కొంగోడు, కురుపల్లె, గొడ్డటి పాలెం, నడుకుదురు గ్రామాల్లో నాయకులు దీక్ష పోస్టర్లు అతికించి, కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం రూ.20 వేల ఆర్థిక సహాయం విడుదల చేయకుండా కౌలు రైతులను దగా చేస్తోందని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు అందిస్తామని హామీ ఇచ్చిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన కింద గత పది సంవత్సరాలుగా రూ.6 వేలకు పైగా సహాయం పెంచలేదని, వ్యవసాయం సాగు ఖర్చులు పెరుగుతున్నప్పటికీ తగిన మద్దతు ఇవ్వడం లేదని అన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే కలెక్టరేట్ దీక్షల్లో రైతులు పెద్దఎత్తున పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నులుకర్తి వెంకటరమణ, మెరిగి శ్రీను, కందుల కాశీ విశ్వేశ్వరరావు, పెంకే చంద్రరావు, నులుకర్తి వీరభద్రరావు, వి.నాగభూషణం, నందిపల్లి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# పొలంబడిలో "ఆగ్రో ఎకో" పై అవగాహన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి వి.మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయంలో "ఆగ్రో ఎకో సిస్టం"పై పొలంబడి రెతులకు వివరించారు. రైతులు పొలంలో పంట పరిశీలన, విశ్లేషణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ విధానంలో ప్రధానంగా పంట తెగుళ్ళు, మిత్ర పురుగులు, నేల పరిస్థితి, వాతావరణ కారకాలను పర్యవేక్షించి, సరైన పంట నిర్వహణ నిర్ణయాలు తీసుకోవడానికి రైతులు ఉపయోగించే ఒక సమగ్ర విధానం అన్నారు. క్షేత్ర పరిశీలన పంట ఎదుగుదల, పురుగులు, తెగుళ్లను క్రమం తప్పకుండా గమనించడం రైతులు చెయ్యాలన్నారు. అలాగే తెగుళ్ల సంఖ్య, మిత్ర పురుగుల నిష్పత్తిని బట్టి పురుగుమందుల వాడకాన్ని నిర్ణయించాలన్నారు. ఈ విధానం వలన అనవసరమైన రసాయన మందుల వాడకం తగ్గి, ఖర్చు ఆదా అవుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో జి.రూప, విఏఎలు ప్రవీణ్, మణికంఠ, శ్రీను, రైతులు పాలచర్ల వీర్రాజు, సుమ్మల వీరకుమార్, గుణం శేషయ్య, దేశిన సత్తిబాబు, తదితర రైతులు పాల్గొన్నారు.

# కొత్తపేట ఎస్ఐ, సిఐ, డిఎస్పిలపై ఎస్పీకి ఫిర్యాదు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ జిల్లా గన్నవరం మండలం గంటి గ్రామానికి చెందిన ముగ్గురు దళిత యువకులపై దాడి చేసిన సంఘటనపై కొత్తపేట ఎస్ఐ, సిఐ, డిఎస్పిలు ఏకపక్షంగా వ్యవహరించి గాయపడిన దళిత యువకులపై తిరిగి కేసులు నమోదు చేసి చిత్రహింసలకు గురి చేసి కొత్తపేట ఎస్సై, సిఐ, డిఎస్పీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలు దళిత సంఘాలు జిల్లా ఎస్పి రాహుల్ మీనాకు ఫిర్యాదు చేశారు. తీవ్ర గాయాలతో ఉన్న మమ్మల్ని పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి కొత్త పేట, ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో రెండు రోజులు చిత్రహింసలు పెట్టారని మా ఒంటి మీద గాయాలు వున్నాయ్ అని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్‌కి చెప్పుచుండగా కొత్తపేట ఎస్సై మమ్మల్ని చెప్పొద్దూ అని జడ్జికి చెప్పినా మిమ్మల్ని గంజాయి కేసులో ఇరికిస్తానని బెదిరించారని బాధిత యువకులు అంబేత్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై గతంలో పిర్యాదు చేసామని అయినప్పటికి కొత్తపేట ఎస్సైపై చర్యలు తీసుకోలేదని మాపై దాడి చేసిన కేసులో మా స్టేట్మెంట్‌లు రికార్డు చేయలేదని వివరించారు. కొత్తపేట ఎస్సై, సీఐ, డీఎస్పీలపై చర్యలు బాధిత దళిత యువకులు నక్కా రామ్ కళ్యాణ్, కరుపోతు విశాల్, మానేపల్లి నాని బాబులు వి.సి.కె పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, మాలమహానాడు నాయకులు జక్కల అరుణ్ కుమార్, బాధితుల తల్లితండ్రులతో కలిసి బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాను కలిసి పిర్యాదు చేశారు.

# ఆదాయ సర్వే నమోదు వేగవంతం చేయాలి : డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాసరావు





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, మండల కేంద్రం కరప, నడకుదురు గ్రామాల్లో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జి. శ్రీనివాసరావు గురువారం పర్యటించారు. డ్వాక్రా సంఘాల సభ్యుల నివాసాలకు స్వయంగా వెళ్లి యాప్ ద్వారా జరుగుతున్న ఆదాయ సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అర్హులైన ప్రతి సభ్యుడి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. నమోదు ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కరప బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖను సందర్శించి డిప్యూటీ రీజినల్ మేనేజర్‌తో సమావేశమయ్యారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని, సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సభ్యుల ఖాతాల వివరాల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI No: APTEL/2015/66622, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan